

వైఎస్సార్‌సీపీలో నియామకాలు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): వైఎస్సార్ సీపీ ఎస్టీ సెల్ కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా బందపల్లి రాకేష్, రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శులుగా పిట్ట దామోదరరావు, కార్యదర్శిగా టంకాల బాలకృష్ణ, సంయుక్త కార్యదర్శిగా ఆరంగి లక్ష్మీపతి, పొన్నాడ వెంకటరమణలను నియమిస్తూ పార్టీ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.





ట్రైనీ డీఎస్పీగా రాజా

టెక్కలి రూరల్: టెక్కలిలో ట్రైనీ డీఎస్పీగా సీహెచ్ రాజా గురువారం బాధ్యతలు స్వీకరించారు.









వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యం

టెక్కలి : టెక్కలి నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ విజయంలో పార్టీ సోషల్‌మీడియా కార్యకర్తలే కీలక మని ఎమ్మెల్సీ, టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. గురువారం టెక్కలి కార్యాలయం వద్ద సోషల్ మీడియా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ కె.కృష్ణప్రసాద్, టి.నరేష్, డి.శాంతారావు పాల్గొన్నారు.

సొంతింటి కల సాకారం

సోంపేట: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో పేదవాడి సొంతింటి కల నెరవేరుతోందని ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ అన్నారు. పాలవలస జగనన్న కాలనీలో లబ్ధిదారు చింతల పద్మజ ఇంటిని ఎంపీపీ గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ మర్ల హేమలత, ఎంపీటీసీ దుమ్ము రూపావతి, పార్టీ నాయకులు మర్ల శంకర్, దుమ్ము ఢిల్లీరావు తదితరులు పాల్గొన్నారు.

'ఇన్‌స్పైర్' చేశారు



కళాశాల డైరెక్టర్ నాగేశ్వరరావును సన్మానిస్తున్న డీఈఓ వెంకటేశ్వరరావు

టెక్కలి: స్థానిక ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల వేదికగా గురువారం నిర్వహించిన 11వ జిల్లా వైజ్ఞానిక ప్రాజెక్టు ప్రదర్శన అబ్బురపరిచింది. పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులు సమాజానికి ఉపయోగపడేలా వివిధ రకాల సైన్సు ప్రాజెక్టుల రూపకల్పన వైపు దృష్టి సారించి భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని జిల్లా విద్యాశాఖాధికారి కె.వెంకటేశ్వరరావు ఆకాంక్షించారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 164 ప్రాజెక్టులతో విద్యార్థులు హాజరయ్యారు. ఈ ప్రదర్శనల్లో భాగంగా 16 ప్రాజెక్టులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాయి. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వీవీ నాగేశ్వరరావు, జిల్లా సైన్స్ అధికారి కె.కుమారస్వామి, ఉప విద్యా శాఖాధికారి ఆర్.విజయకుమారి, ఎన్ఐఎఫ్ జూనియర్ సైంటిస్ట్ అభినాష్, కళాశాల ప్రిన్సిపాల్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, అధ్యాపకులు ఆర్.శ్రీరాములు, ఎంఈఓ లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.